దరఖాస్తుల ఆహ్వానం

నార్నూర్, జూన్ 10 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల యందు ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రశాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ రసాయనశాస్త్రం(కెమెస్ట్రీ) ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉందని పేర్కొన్నారు. విద్యార్హత ఎంఎస్‌సీ(కెమెస్ట్రీ) పీజీ, బీఈడీ కలిగి ఉండాలని, ఈ నెల 12వ తేదీన దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం 11గంటలకు పాఠ్యాంశ బోధన డెమోలు ఉంటాయని పేర్కొన్నారు. డెమోకు పాల్గొనే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒకసెట్ జిరాక్స్ కాపీలను తీసుకొని సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 10: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో ఇంటింటికీ తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన, ఉచితం యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్నం అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతిమ, మాధవి పాల్గొన్నారు.

రూ.50 వేలు జరిమానా

ఇచ్చోడ, జూన్ 10 : గుడిహత్నూర్ మండలంలోని నిగిని గ్రామానికి చెందిన గులే శివాజీకి మంగళవారం ఇచ్చోడ ఎక్సైజ్ కార్యాలయంలో గుడుంబా కేసులో రూ.50 వేల జరిమానా విధించామని ఎక్సైజ్ శాఖ ఇచ్చోడ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. నిందితుడిని గుడుంబా కేసుల్లో పలు మార్లు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని పేర్కొన్నారు. మళ్లీ పట్టుబడడంతో రూ.50 వేల జరిమానా విధించామని తెలిపారు.

కన్నాపూర్ మహారాజ్ మృతి

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 10 : ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ మహారాజ్(28) మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందాడు. మహారాజ్ కొంత కాలంగా కన్నాపూర్ శివారులోని హనుమాన్ దేవాలయం ఏర్పాటు చేసుకున్నారు. శని, మంగళవారాల్లో ఆలయానికి వచ్చే భక్తులకు ప్రకృతి వైద్యం చేసేవారు. ఆయన మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకులు, గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు.

దివ్యాంగుల ఉపకరణాల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 10 : దివ్యాంగుల ఉపకరణాల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి సంక్షేమాధికారిణినాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలోని అర్హత కలిగిన దివ్యాంగులు https://tgobmms.cgg.gov.in ద్వారా తమ దరఖాస్తులు సమర్పించాలని కోరారు. 2025-26 సంవత్సరానికి గాను జిల్లాకు కేటాయించిన పరికరాలు రెట్రో ఫిట్టెడ్ స్కూటీలు(10), బ్యాటరీ వీల్‌ఛైర్స్(15), మొబైల్ బిజినెస్ బాటరీ ట్రై సైకిల్(1), బాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్(4), హైబ్రీడ్ వీల్ ఛైర్లు (18), ల్యాప్‌టాప్‌లు (9), ట్యాబ్‌లు(2), 5 జీ స్మార్ట్‌ఫోన్స్ ఉపకరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు ట్రై సైకిల్స్ (5), చేతికర్రలు(19), వీల్‌ఛైర్స్ (5), చంకా కర్రలు(19), చెవిటి మిషన్(2), స్మార్ట్ కేస్(9), ఎంసీఆర్ చప్పల్స్(9) ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd,** Branch: Bhainsa had agreed to accord Loan to **Atikem Santosh Goud S/o. Atikem Sainath Goud,** Age 26 Yrs, Occ:Business, R/o. H.No.1-2-40, Bhattigalli, Bhainsa town of Nirmal District by mortgage of the schedule referred property of Atikem Sainath Goud S/o. Atikem Hanma Goud. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The RCC H.No.4-3-84/12/B/2, in Plot No.5 in Sy. No. 342/1A admeasuring 264 Sq.fts equal to 29.33 Sq.Yds, plinth area Ground Floor 264.00 Sq.Feets, First Floor 264 Sq.Fts total Plinth Area 528.00 Sq.Fts, situated at Gunj, Bhainsa Code No. 1916018, under the limits Municipality Bhainsa, Revenue Mandal and MP Bhainsa District Nirmal Registration District Adilabad, Registration Sub District Bhainsa.

Boundary as: East: Open Place for way **West:** 3'-0" Wide Open Space **North:** 12'-0" Road **South:** Plot No.6

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell:9848094409

రేషన్ బియ్యం కోసం నిరీక్షణ

నార్నూర్, జూన్ 10 : తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యం ఒక్కసారి అందించాలని నిర్ణయించింది. చౌకధర దుకాణాలకు సరిపడా బియ్యం పంపిణీ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం లోకారి(కే) చౌకధర దుకాణంలో 60 సంచుల బియ్యం మాత్రమే పంపిణీ చేయబడింది. అదే సమయంలో డీలర్లకు నేటి వరకు బియ్యం పంపిణీ చేయడం జరగలేదు. ఈ దుకాణం పరిధిలో 352 తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారు. ప్రతి నెల 75 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ నెల 30 క్వింటాళ్ల బియ్యం అందించడంతో కాబట్టి లబ్ధిదారులకు పంపిణీ చేయడం సాధ్యం కాలేదు. ఖండోలో 608 తెల్లరేషన్ కార్డులు ఉండగా ప్రతి నెల 122 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాలి. ఈ దుకాణానికి 250 బ్యాగులు సరఫరా కావడంతో 75 శాతం మాత్రమే లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసినట్లు డీలర్లు తెలిపారు. తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీ నుంచి బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది. 10వ తేదీ వరకు బియ్యం అందకపోవడంతో నిరుపేదలు ఆందోళన చెందాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బియ్యం పంపిణీలో జాప్యం చేయకుండా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

గాదిగూడ మండలం లోకారి(కే)లోని చౌకధరల దుకాణం

ఉట్నూర్ రూరల్, జూన్ 10: ఉట్నూర్ మండలంలో సివిల్ సప్లయ్, జీసీసీకి చెందిన అన్ని షాపులు కలిపి మొత్తం 32 దుకాణాలు ఉన్నాయి. మూడు నెలలకు సరిపడా 11,263.37 క్వింటాళ్ల బియ్యం కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 6,659.04 క్వింటాళ్లు అందాయి. అవి కూడా 29 షాపులకు అందించబడింది. సాకేర, నర్సాపూర్(బీ)-2,డీఆర్డీపో హస్నాపూర్ మూడు షాపులకు ఇప్పటి వరకు బియ్యం అందలేదు. ఈ నెల 10వ తేదీ కావస్తున్న రేషన్ బియ్యం అందకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందిన బియ్యం వారం రోజులకు అయిపోతుండడంతో డీలర్లు షాపులకు తాళం వేస్తున్నారు.

ఉట్నూర్‌రూరల్: ఏందా గ్రామంలో మూసి ఉన్న చౌకధరల దుకాణం

వచ్చింది వచ్చినట్టు పంపిస్తున్నాం

ఉట్నూర్ డివిజన్‌కు రోజుకు సుమారు 1,000 క్వింటాళ్ల రేషన్ బియ్యం సరఫరా అవుతోంది. మూడు నెలలకు సరిపడ బియ్యం ఇవ్వాల్సి ఉన్నందున తగినంత లేకపోవడంతో రోజు వారిగా వచ్చినట్లు పంపిణీ చేస్తున్నాం. ఇప్పటి వరకు 50 శాతం పంపిణీ పూర్తి చేశాం. త్వరలో పూర్తిస్థాయిలో బియ్యం పంపిణీ చేస్తాం.

-సివిల్ సప్లయ్ డీటీ మహేందర్

గిరిజన పేద యువతకు న్యాయం చేయాలి



బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను సన్మానిస్తున్న కార్పొరేషన్ చైర్మన్లు తిరుపతి, బెల్లయ్యనాయక్

నేరడిగొండ, జూన్ 10 : ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజన పేద యువతకు న్యాయం చేసేలా చూడాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్‌లో గిరిజన ప్రజా ప్రతినిధులతో ప్రభుత్వ పథకాల అమలు, గిరిజనుల సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గిరిజన యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనులు పలు సమస్యలపై పడుతున్న ఇబ్బందులను సమావేశంలో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, ట్రైకోర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ శాలువాతో సన్మానించారు.

సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు అన్యాయం

భైంసా, జూన్ 10 : సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు రసుల్ వాసే అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా భైంసాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇచ్చారని కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీ శాఖ మంత్రి లేడన్నారు. అంతేగాకుండా రెండు రోజుల క్రితం కొత్తగా మంత్రి పదవులు ఇచ్చిన అందులో సైతం మైనార్టీకి అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు. సమావేశంలో నాయకులు మోహినుద్దీన్, సయ్యద్ అరీఫ్, ఆసీఫ్‌ఖాన్, సయ్యద్ ఇర్ఫాన్, షేక్ ఖలీం, సయ్యద్ అస్లాం, సయ్యద్ వాసే పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పనులను పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ డీఈ రాజేశ్

పనులు వేగవంతం చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 10: ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో నూతనంగా చేపడుతున్న ప్రభుత్వ దవాఖాన భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ డీఈ రాజేశ్ అన్నారు. మంగళవారం సిరికొండలో ప్రభుత్వ దవాఖాన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యమైన స్టీల్ సిమెంట్ కంకర వాడాలని కాంట్రాక్టర్ సూచించారు. నాణ్యత పాటించకపోతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల కోసం నిర్మిస్తున్న భవనం త్వరలోనే పూర్తయ్యే విధంగా కాంట్రాక్టర్ పని చేయాలని సూచించారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో తొందరలోనే బేస్‌మెంట్ వరకు పూర్తి అయితే తర్వాత పనులు వేగవంతం చేయవచ్చని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ నర్సింగ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్, తదితరులు ఉన్నారు.

అమ్మ మాట అంగన్‌వాడీ బాట విజయవంతం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 10 : ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే అమ్మ మాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి సంక్షేమ అధికారిణి నాగమణి పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాల్లో కల్పిస్తున్న వసతులు, అమలు చేస్తున్న పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలతో సమావేశం, మూడేళ్లు పై బడిన చిన్నారులను గుర్తించి వారి నివాసాలను సందర్శించడం, వారిని అంగన్‌వాడీ కేంద్రంలో చేరేలా తగు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ర్యాలీలు, అక్షరాభ్యాసం, చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే, పోషకాహారం పంపిణీ పలు అంశాలపై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

మార్కెట్ యార్డులో సౌకర్యాల కల్పనకు కృషి

బోథ్, జూన్ 10: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ యార్డులో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీ గంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి యార్డులో అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. గోదాంల అభివృద్ధి, పంట కొనుగోలు సమయంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తీర్మానించామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ వసంత రావ్, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హ్యాండ్ మేడ్ జుయవలరీతో జీవనోపాధి

దస్తురాబాద్, జూన్ 10 : హ్యాండ్ మేడ్ జ్యువలరీతో జీవనోపాధి పొందవచ్చని ఈడీఐఐఐ మాస్టర్ ట్రైనర్ భూక్యా దేవేందర్ అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని బుట్టపూర్ గ్రామంలో యాక్సెంచర్, ఈడీఐఐఐ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు హ్యాండ్ మేడ్ జ్యువలరీ శిక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్, హైటీకోస్ ప్రోగ్రాం అధికారి వెంకట్ పాల్గొన్నారు.

డ్రై డేను పకడ్బందీగా నిర్వహించాలి

సోన్, జూన్ 10: వర్షాలు కురుస్తున్నందున పరిసరాల్లో నీటి నిల్వతో దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని నిర్మల డీఎంహెచ్‌వో రాజేందర్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా సోన్‌లో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ అశిష్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్, వైద్యాధికారి డాక్టర్ విజయ్, సీహెచ్‌వో ఉరుందబాయి పాల్గొన్నారు.

సాగునీటిని ఆదా చేయండి

కుంటాల, జూన్ 10 : రైతులు యూరియా వాడకం తగ్గించి పంట మార్పిడి పాటించాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఈ నర్సయ్య అన్నారు. వికసిత కృషి సంకల్ప యోజనలో భాగంగా మంగళవారం కుంటాల మండలంలోని అంబకంటిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. పంట మార్పిడి, సాగునీటి ఆదా, పర్యావరణంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, కార్తీక్, ఉద్యానవన శాఖ అధికారి జావేద్, ఎంఏవో విక్రమ్, ఏఈవో హర్షిత, రైతులు పాల్గొన్నారు.

వట సావిత్రి ప్రత్యేక పూజలు

ఇంద్రవెల్లి : మర్రిచెట్టుకు దారాలు చుడుతూ పూజలు చేస్తున్న మహిళలు

ఇంద్రవెల్లి/భైంసా, జూన్ 10: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లితో పాటు మండలంలోని నోరా(బీ), ముత్నూర్, దేవాపూర్, శంకర్‌గూడ, గౌరాపూర్, సత్యాజీగూడ, మెండపల్లి గ్రామాల్లో, నిర్మల్ జిల్లా భైంసాలో మహిళలు వట సావిత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు నైవేద్యాలతో గ్రామ పోలిమేరలోని మర్రిచెట్ల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాదవ్ స్వర్ణలత, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

హై వోల్టేజీతో పరికరాలు దగ్ధం

భైంసా, జూన్ 10 : నిర్మల్ జిల్లా భైంసాలోని పిప్రి కాలనీలో హై వోల్టేజీతో సోమవారం రాత్రి ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధమయ్యాయి. పలువురి ఇండ్లలో టీవీలు, తదితర వంటివి కాలిపోయాయి. అంతేగాకుండా చిన్నపాటి పిడుగు పడడంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు.

పాఠశాల పరిశీలన

లక్ష్మణచాంద, జూన్10: ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానుండడంతో మండలంలోని లక్ష్మణచాంద, బోరిగాం, వడ్డెపల్లి, తిర్‌పల్లి, పొట్టపల్లి(కే) గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి అశోక్ వర్మ, ఎంపీడీవో రాధ పరిశీలించారు. పాఠశాలను శుభ్రం చేయాలని సూచించారు. పొట్టపెల్లిలోని పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరినట్లు ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారి వెంట ఎంపీవో అమీర్‌ఖాన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

జీసీసీ ఇన్‌చార్జి డీఎంగా సందీప్ కుమార్

ఉట్నూర్, జూన్10: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఇన్‌చార్జి డివిజన్ మేనేజర్(డీఎం)గా గుడిమల్ల సందీప్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన బీఎల్ఎన్ ప్రసాద్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లినందున ఇన్‌చార్జిగా సందీప్‌కుమార్‌కు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అదనపు బాధ్యతలు అప్పగించారు. పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు త్వరలోనే తెరుచుకోనున్న నేపథ్యంలో సరుకుల సరఫరా సకాలంలో నిర్వహించాలని పీవో ఆదేశించారు. బాధ్యతలు స్వీకరించగానే సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఇక్కడ జీసీసీ సిబ్బంది గోవిందరావ్, లింబారావ్, సత్యనారాయణ ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 10 : నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని సిరికొండ మండల వ్యవసాయ అధికారి శ్రద్ధారాణి అన్నారు. మంగళవారం సిరికొండలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. షాపు ఎదుట విత్తనాలకు సంబంధించిన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో షాపు యజమానులు, రైతులు ఉన్నారు.

దస్తురాబాద్‌లో అరుదైన కప్ప

అరుదైన కప్ప

దస్తురాబాద్, జూన్ 10 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో సోమవారం రాత్రి అరుదైన కప్ప కనిపించింది. ఇండియన్ పెయింటెడ్ ఫ్రాగ్ అనే పేరుతో పిలిచే ఈ కప్ప చాలా తక్కువ ప్రాంతాల్లో కనిపిస్తుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ కప్ప వేసవిలో చల్లని ప్రదేశాల్లో నేల లోపల ఉండి, వర్షాకాలం ఆరంభంతో బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఇవి వర్షాకాలంలో బయటకు వచ్చి గడ్లు పెడుతాయన్నారు. ఇవి దట్టమైన అటవీ ప్రాంతంలో జీవిస్తాయని అన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR AUCTION

★**On Where** Conditions Maruthi Baleno Delta TG 07 GA2866 IndusInd Bank ltd Mancherial Branch Contact.No. 87901 48866.

NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంథ్లీ: 91827 77676, తులసిబాబు: 91827 77679

ఇన్ఫో: 91827 77671, 91827 77677

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

దిలావర్‌పూర్, జూన్ 10: నిర్మల్-భైంసా 61వ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దిలావర్‌పూర్‌కు చెందిన సయ్యద్.అబ్రార్, శేఖ్.సానిఫ్ బైక్‌పై స్థానికంగా ఉన్న ఓ దాబాలో చికెన్ ఇచ్చి తిరిగి ఇంటికి వస్తున్నారు. దిలావర్‌పూర్‌లోని గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతుల్లో సానీఫ్‌కు ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. మరో మృతునికి ఇద్దరు కొడుకులు, ఒక కుతూరు ఉన్నారు. సంఘట స్థలాన్ని నిర్మల్ ఏఎస్పీ రాజేశ్‌మీనా, సీఐ కృష్ణ, నర్సాపూర్(జీ) ఎస్ఐ సాయికిరణ్, దిలావర్‌పూర్ ఏఎస్ఐ భీంరావ్, సిబ్బంది పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పట్టుకునేందుకు గాను దిలావర్‌పూర్ వద్ద జాతీయ రహదారిపై ఉన్న టోల్ గేట్ వద్ద సీసీ పూటేజ్‌లు పోలీస్‌లు పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని త్వరగా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

కుంటాలలో..

కుంటాల, జూన్ 10 : నిర్మల్ జిల్లా కుంటాలలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు, ఎస్ఐ వివరాల ప్రకారం..బాస హన్మాండ్లు (58) సాయంత్రం కుంటాలలో వ్యక్తిగత పని నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మెయిన్ రోడ్డు పై నడుస్తుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం పోస్టుమార్టంకు తరలించారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

ఆటో బోల్తా పడి ఒకరి మృతి

ముథోల్, జూన్ 10 : నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని వడ్తాల్ గ్రామ సమీపంలో మంగళవారం అదుపుతప్పి ఆటో బోల్తా పడడంతో ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో అంత్యక్రియల కోసం ముథోల్ మండలంలోని బ్రహ్మణ్‌గావ్, బాసర మండలంలోని కిర్గుల్ (కే) గ్రామస్తులు ఆటోలో వెళ్లారు. తిరిగి వచ్చే క్రమంలో వడ్తాల్ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న బ్రహ్మణ్‌గావ్ గ్రామానికి చెందిన రొడ్డ ముత్యంతో పాటు పలువురికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వెళ్లి ఆటోను బయటకు తీశారు. గాయాలైన వారిని 108 లో వాహనంలో భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా బ్రహ్మణ్‌గావ్‌కు చెందిన ముత్యం (50) మృతి చెందాడు. ఎస్ఐ పెర్సిస్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చదువుతోనే ప్రగతి

భీంపూర్, జూన్ 10 : ఆదివాసులు చదువుతోనే ప్రగతి సాధించగలుగుతారని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం మహారాష్ట్ర సరిహద్దు సమీప గుబ్‌డి, టేకిడిరాంపూర్, కరంజి(టీ), భగవాన్‌పూర్ గ్రామాల్లో మంగళవారం డీఎస్పీ జీవన్ రెడ్డితో కలిసి పోలీసులు మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. గుబ్‌డి, భగవాన్‌పూరా గ్రామలకు ఆడవిదారిలో ఎస్పీ ద్విచక్రవానం నడుపుతూ వెళ్లారు. యువతకు క్రీడాకిట్లు, విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. ఎస్పీ గ్రామాల్లో సమస్యలు తెలుసుకున్నారు. భగవాన్‌పూర్‌లో మేకల పెంపకం దారుడై ముల్కను అడిగి వాటి ఆదాయం గురించి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ సాయినాథ్, ఎస్ఐ పీర్‌సింగ్ నాయక్ ఉన్నారు.

బైక్‌పై వెళ్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

పిడుగుపాటుతో మహిళ మృతి

భీంపూర్, జూన్ 10 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని నిపాని గ్రామానికి చెందిన కలిమి నాగమ్మ(50) పిడుగుపాటుకు మరణించింది. మంగళవారం ఉదయం లక్ష్మీపూర్‌లో అత్తమ్మ దశ దిన కర్మకు వెళ్లింది. సాయంత్రం నిపానికి వచ్చేందుకు లక్ష్మీపూర్ బస్‌షెల్టర్ సమీపంలోని వేప చెట్టు కింద ఇంకొంత మంది ప్రయణికులతో కలిసి బస్సు కోసం నిరిక్షిస్తున్నది. ఈక్రమంలో ఒక్కసారిగా భీకర గాలివాన రావడంతో మిగిలిన వారు బస్‌షెల్టర్‌లోకి వెళ్లారు. నాగమ్మ షెల్టర్‌లోకి వెళ్లే ప్ర